
# నీతి ఆయోగ్ ప్రస్తుత వైస్‌చైర్మన్ ఎవరు?



డాక్టర్ తమ్మా కోటిరెడ్డి
ప్రొఫెసర్,
ఐబీఎస్, హైదరాబాద్

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ
ప్రత్యేకం

NITI Aayog (National Institution for Transforming India), Government of India

## నీతి ఆయోగ్

భారత్‌లో 1951 ఏప్రిల్ 1 మొదలు 2017 మార్చి 31 వరకు 12 పంచవర్ష ప్రణాళికలు అమలయ్యాయి. ప్రణాళికా యుగంలో వృద్ధి ప్రపంచ యుద్ధం తర్వాత సంవత్సరాలతో పోల్చినప్పుడు మెరుగైంది. స్వాతంత్ర్యానికి ముందు కాలంలో రుణాత్మక వృద్ధి నమోదు చేసుకున్న భారత ఆర్థిక వ్యవస్థ స్వాతంత్ర్యానంతరం మొదటి మూడు దశకాలలో సగటున 3.5 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. 1985 సంవత్సరం నుంచి చేపట్టిన విధానపరమైన మార్పులు 1991 సంవత్సరం తర్వాత వేగవంతమయు భారత ఆర్థిక వ్యవస్థలో వృద్ధి పెరుగుదలకు దారితీశాయి. 2015 జనవరి 1 నుంచి ప్రభుత్వం ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేసింది. విధానాల రూపకల్పనలో ప్రభుత్వానికి Think Tankగా నీతి ఆయోగ్ వ్యవహరిస్తుంది. భారత ప్రభుత్వానికి వ్యూహాత్మక, దీర్ఘకాల విధానాలు, కార్యక్రమాలను రూపొందించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నీతిఆయోగ్ సాంకేతిక సలహాలనందిస్తుంది. సహకార సమాఖ్యతత్వం (కో ఆపరేటివ్ ఫెడరలిజం) దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేసే విధంగా నీతిఆయోగ్ తగిన అవకాశం కల్పిస్తుంది.

◆ ఐక్యరాజ్యసమితి దీర్ఘకాలిక సాంఘిక, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (2016-2030)తో అనుసంధానపరచే విధంగా నీతి ఆయోగ్ 15 సంవత్సరాల దీర్ఘదర్శి ప్రణాళిక (విజన్ డాక్యుమెంట్) రూపకల్పనకు కృషి చేస్తుంది. ప్రతిపాదిత జాతీయ అభివృద్ధి ఎజెండాలో భాగంగా 2017-18 నుంచి ఏడు సంవత్సరాల వ్యూహాన్ని రూపొందించింది. ఈ వ్యూహం దీర్ఘదర్శి ప్రణాళికలో భాగంగా ఉంటుంది. ఈ వ్యూహాన్ని మూడు సంవత్సరాల Action plan ద్వారా అమలుచేస్తారు. మూడు సంవత్సరాల Action planను ప్రభుత్వం 2018-19 బడ్జెట్‌లో పొందుపర్చింది. అందరి భాగస్వామ్యం, అందరి అభివృద్ధి మూడు సంవత్సరాల Action plan ఎజెండా లక్ష్యం. మధ్యకాలిక రాబడి, వ్యయ దృక్పథం (Frame work) ముఖ్య రంగాల్లో Economic transformation, ప్రాంతీయ అభివృద్ధి, వృద్ధిని ప్రోత్సహించే కారకాలు (అవస్థాపనా సౌకర్యాలు, డిజిటల్ కనెక్టివిటీ, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం, శక్తి, సైన్స్ అండ్ టెక్నాలజీ, సమర్థవంతమైన నవకల్పన వ్యవస్థ ఏర్పాటు) ప్రభుత్వం, సాంఘిక రంగాలు, సుస్థిరత అనేవి మూడు సంవత్సరాల Action ఎజెండాలో కీలక అంశాలుగా ఉంటాయి.

### నూతన భారత్ @ 75 కోసం వ్యూహం - నీతిఆయోగ్

◆ స్థూల మూలధన కల్పన రేటు (పెట్టుబడి) ప్రస్తుతం జి.డి.పి.లో 29 శాతం కాగా 2022 సంవత్సరం నాటికి 36 శాతానికి పెరగాలి. ఈ పెరుగుదలలో సగం వాటా ప్రభుత్వ రంగ పెట్టుబడిగా ఉండాలి. ప్రభుత్వ రంగ పొదుపులో పెరుగుదల అవసరం.

◆ ఈ-నేషనల్ అగ్రికల్చరల్ మార్కెట్ల (e-NAMS) విస్తరణ, అగ్రికల్చరల్ ప్రొడ్యూసర్ మార్కెట్ కమిటీ చట్టాన్ని అగ్రికల్చరల్ ప్రొడ్యూస్, livestock మార్కెటింగ్ చట్టంగా మార్చడం లాంటి చర్యల ద్వారా వ్యవసాయ రంగంలోని రైతులను 'agripreneurs'గా మార్చడానికి ప్రాధాన్యతనివ్వాలి. వ్యవసాయ రంగ వృద్ధి పెంపునకు ఒకే విధమైన జాతీయ మార్కెట్, స్వేచ్ఛాయుత ఎగుమతి వాతావరణం, Essential Commodities Act రద్దు లాంటి చర్యలు అవసరం.

◆ వ్యయాల తగ్గింపు, భూ నాణ్యత పెంపు, రైతుల ఆదాయాల పెంపునకు 'Zero budget Natural Farming' Techniquesపై దృష్టి సారించాలి. ప్రపంచ వ్యాప్తంగా Carbon foot print తగ్గింపునకు ఈ టెక్నిక్స్ భారతకు సహకరించగలవు. ఉపాధి కల్పనకు కార్మిక చట్టాల కోడిఫికేషన్ పూర్తిచేయడంతో పాటు అప్రెంటిస్‌షిప్‌లను అధిక స్థాయిలో ప్రోత్సహించడం లాంటి చర్యలు అవసరం.

◆ 2019లో భారత్ నెట్ కార్యక్రమం పూర్తయ్యే నాటికి మొత్తంగా 2.5 లక్షల గ్రామ పంచాయతీలు డిజిటల్ కనెక్టివిటీని పొందుతాయి. తర్వాత దశలో Individual Villages మధ్య కనెక్టివిటీకి ప్రాధాన్యమివ్వాలి. 2022-23 నాటికి రాష్ట్ర, జిల్లా, గ్రామ పంచాయతీల స్థాయిలో అన్ని ప్రభుత్వ సర్వీసుల డెలివరీ డిజిటల్ రూపంలో ఉంటుంది.

◆ దేశవ్యాప్తంగా ఉన్న 1,50,000 ఆరోగ్య, Well-ness కేంద్రాల ద్వారా ఆయుష్మాన్‌భవ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేయాలి.

◆ పాఠశాల విద్య నాణ్యత, నైపుణ్యత పెంపునకు ప్రాధాన్యమివ్వాలి. 2020 నాటికి 10,000 Atal Tinkering labsను ఏర్పాటు చేయడం ద్వారా నూతన Innovation ecosystemను ఏర్పాటు చేయాలి. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే అమలుచేసిన అందుబాటు గృహాల కార్యక్రమాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలి. తద్వారా పట్టణ ప్రాంతాలలో కార్మికుల జీవన స్థితిగతులు మెరుగుపడటంతో పాటు సమానత్వం అనే లక్ష్యం నెరవేరుతుంది. తద్వారా ఆర్థిక వృద్ధి వేగవంతమవడానికి అనువైన వాతావరణం ఏర్పడుతుంది.

◆ ఈశాన్య ప్రాంతం అభివృద్ధికి తగిన వ్యూహాలను అమలుపరచడం ద్వారా ప్రాంతీయ సమతుల్య అభివృద్ధి సాధనకు ప్రయత్నించాలి.

◆ రెండో పరిపాలన సంస్కరణల కమిషన్ (Second Administrative Reforms Commission) సిఫార్సులను అమలుచేయడంతోపాటు ప్రస్తుతం సాంకేతికంగా అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో ఉంచుకొని సంస్కరణలను రూపొందించడానికి తగిన వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

◆ స్వతంత్ర ప్రతిపత్తి సంస్థగా ఆర్బిట్రేషన్ కమిషన్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయాలి. Land-fills, ప్లాస్టిక్ వ్యర్థాలు, మున్సిపల్ వ్యర్థాలు, వ్యర్థాల నుంచి సంపద సృష్టి కోసం స్వచ్ఛ భారత మిషన్ పరిధిని విస్తరించాలి.

◆ 2022-23లో నూతన భారత్ లక్ష్యాల సాధనకు ప్రభుత్వ చర్యలతోపాటు ప్రైవేట్ రంగం, పౌర సమాజం, వ్యక్తులు తమ సొంత వ్యూహాలను రూపొందించుకొని అమలుపరచడం ద్వారా ప్రభుత్వానికి తగిన చేయూతనివ్వాలి. 21వ శతాబ్దపు సాంకేతికతకు అవసరమైన సాధనాల లభ్యత ద్వారా అభివృద్ధికి తగిన వాతావరణం ఏర్పడుతుంది.

◆ కోస్టల్ షిప్పింగ్, ఇన్‌లాండ్ వాటర్ వేస్ ద్వారా జరిగే సరుకు రవాణా రెట్టింపు అవుతుంది. అవస్థాపనా సౌకర్యాలు పూర్తిగా అభివృద్ధి చెందే వరకు Viability gap fundingను అందించాలి. వివిధ రవాణా వ్యవస్థలను అనుసంధాన పరచడంతో పాటు బహుళ నమూనా, డిజిటల్ మొబిలిటీని ప్రోత్సహించడానికి IT-enabled Platformను అభివృద్ధి చేయడం జరుగుతుంది.

## మాదిరి ప్రశ్నలు

1. 2018 జూన్ 1, 2018 అక్టోబర్ 31 కాలానికి సంబంధించి Aspirational districts ర్యాంకింగ్‌లో ప్రథమ స్థానం పొందిన విరుదునగర్ కింది ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) తమిళనాడు
   3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
2. నీతి ఆయోగ్ ప్రస్తుత వైస్‌చైర్మన్ ఎవరు?
   1) అమితాబ్ కాంత్
   2) నరేంద్రమోదీ
   3) మాంటెంగ్ సింగ్ అహ్లూవాలియా
   4) రాజీవ్ కుమార్
3. ప్రస్తుతం నీతి ఆయోగ్‌లో ఎక్స్-అఫిషియో సభ్యులు కానివారు?
   ఎ) రాజ్‌నాథ్ సింగ్
   బి) అమిత్ షా
   సి) నిర్మలా సీతారామన్
   డి) కిషన్ రెడ్డి
   1) ఎ, డి 2) బి
   3) సి 4) డి మాత్రమే
4. నీతిఆయోగ్‌లో అత్యున్నతమైంది?
   1) గవర్నింగ్ కౌన్సిల్
   2) పార్లమెంటరీ కమిటీ
   3) శాశ్వత ఆహ్వానితులు
   4) కేంద్ర కేబినెట్
5. హ్యాండ్ బుక్ ఆఫ్ స్టేట్ స్టాటిస్టిక్స్‌ను అభివృద్ధిపరిచింది?
   1) కేంద్ర గణాంక సంస్థ
   2) నీతిఆయోగ్ 3) ప్రణాళిక సంఘం
   4) రిజర్వ్ బ్యాంక్
6. నీతి ఆయోగ్ హెల్త్ కేర్ డెలివరీ మెరుగుపరచే విషయంలో కింది ఏ మూడు రాష్ట్రాలతో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది?
   1) ఉత్తరప్రదేశ్, అస్సాం, కర్ణాటక
   2) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక
   3) కర్ణాటక, కేరళ, తెలంగాణ
   4) త్రిపుర, మణిపూర్, మేఘాలయ
7. ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించడానికి balance fundsను విడుదల చేయాలని నీతిఆయోగ్ కింది ఏ రాష్ట్రాలకు సిఫార్సు చేసింది?
   1) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ
   2) ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్, కేరళ
   3) ఒడిశా, బీహార్, పశ్చిమ బెంగాల్
   4) పైవేవీ కావు
8. హోంమంత్రి అధ్యక్షతన Island Development Agencyను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 2016 ఏప్రిల్ 2) 2017 మార్చి
   3) 2017 మే 4) 2017 జూన్
9. నీతిఆయోగ్ ఎప్పుడు ఏర్పడింది?
   1) 2014 జనవరి 1 2) 2015 జనవరి 1
   3) 2015 అక్టోబర్ 2 4) 2016 అక్టోబర్ 2
10. ది యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎప్పుడు ప్రారంభించారు?
    1) 2015 జనవరి 1 2) 2016 జనవరి1
    3) 2017 జనవరి 5 4) 2018 జనవరి 5
11. Healthy States, Progressive India అనే నివేదికను అభివృద్ధిపరిచింది?
    1) నీతి ఆయోగ్ 2) ప్రణాళికా సంఘం
    3) ఆర్థిక సంఘం
    4) పన్నుల సంస్కరణల కమిటీ
12. ఎగుమతులను పెంపొందించడం ద్వారా ఉపాధి కల్పనకు సంబంధించి నీతిఆయోగ్ ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీ అధ్యక్షుడు?
    1) రాజ్‌నాథ్ సింగ్
    2) రమణ్ సింగ్ 3) రాజీవ్ కుమార్
    4) అరవింద్ పనగారియా
13. నీతిఆయోగ్ మొదటి వైస్ చైర్మన్ ఎవరు?
    1) అరవింద్ పనగారియా
    2) రాజీవ్ కుమార్
    3) వి.కె. సారస్వత్ 4) అమితాబ్ కాంత్
14. సబ్ కా సాథ్ ... సబ్ కా వికాస్ కింది ఏ సంస్థ నినాదం?
    1) ఆర్థిక సంఘం 2) నీతి ఆయోగ్
    3) జాతీయాదాయ కమిటీ
    4) జాతీయ అభివృద్ధి మండలి
15. ఇండియా స్కిల్ రిపోర్ట్ 2018 ప్రకారం ఉన్నత విద్యా సంస్థల నుంచి విద్య ముగించుకొన్న వారిలో ఎంతమందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి?
    1) 37 శాతం 2) 42 శాతం
    3) 47 శాతం 4) 49 శాతం
16. ఎన్.డి.ఏ. ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నీతిఆయోగ్ మొదటి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం ఎప్పుడు జరుగుతుంది?
    1) 2019 జూన్ 15 2) 2019 జూన్ 25
    3) 2019 జూలై 17 4) 2019 జూలై 29
17. నీతి ఆయోగ్ కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) కోల్‌కత్తా 2) ముంబై
    3) న్యూఢిల్లీ 4) హైదరాబాద్
18. పన్నెండో ప్రణాళికలో వనరుల కేటాయింపులో సామాజిక సేవల తర్వాత కింది ఏ రంగం ప్రాధాన్యత పొందింది?
    1) శక్తి 2) రవాణా
    3) వ్యవసాయం 4) పరిశ్రమలు, ఖనిజాలు
19. వేగవంతమైన, సుస్థిర, అధిక సమ్మిళిత వృద్ధి కింది ఏ ప్రణాళిక లక్ష్యం?
    1) 9 2) 10
    3) 11 4) 12
20. సమగ్ర ప్రణాళికగా కింది ఏ ప్రణాళికను భావించవచ్చు?
    1) నిరంతర ప్రణాళిక
    2) స్థిర ప్రణాళిక 3) దీర్ఘదర్శి ప్రణాళిక
    4) సూచనాత్మక ప్రణాళిక
21. కింది వారిలో ఎవరు నీతి ఆయోగ్‌కు అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు?
    1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
    3) రక్షణ మంత్రి 4) ఆర్థిక మంత్రి
22. భారత్ నెట్ కార్యక్రమం పూర్తయ్యే నాటికి మొత్తం ఎన్ని గ్రామ పంచాయతీలు డిజిటల్ కనెక్టివిటీ పొందుతాయని అంచనా?
    1) 2.5 లక్షలు 2) 3.1 లక్షలు
    3) 4.1 లక్షలు 4) 4.25 లక్షలు
23. నీతి ఆయోగ్ మూడు సంవత్సరాల Action plansను ప్రభుత్వం కింది ఏ బడ్జెట్‌లో పొందుపర్చింది?
    1) 2016-17 2) 2017-18
    3) 2018-19 4) 2019-20
24. వ్యవసాయ రంగ అభివృద్ధికి కింది ఏ చర్యలు అవసరమని నీతి ఆయోగ్ తన నివేదికలో పేర్కొంది?
    1) ఒకే విధమైన జాతీయ మార్కెట్
    2) స్వేచ్ఛాయుత ఎగుమతి వాతావరణం
    3) Essential Commodities Act రద్దు
    4) పైవన్నీ
25. రాష్ట్ర, జిల్లా, గ్రామ పంచాయతీల స్థాయిలో ఏ సంవత్సరం నాటికి అన్ని ప్రభుత్వ సర్వీస్‌ల డెలివరీ డిజిటల్ రూపంలో ఉంటుందని నీతి ఆయోగ్ పేర్కొంది?
    1) 2021-22 2) 2022-23
    3) 2023-24 4) 2024-25
26. ఆర్బిట్రేషన్ కమిషన్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సలహా ఇచ్చిన సంస్థ?
    1) ప్రణాళిక సంఘం 2) రైతు కమిషన్
    3) నీతి ఆయోగ్ 4) పైవన్నీ
27. స్థూల మూలధన కల్పన రేటు 2022 నాటికి జి.డి.పి.లో ఎంతకు చేరుకోవాలని నీతి ఆయోగ్ భావిస్తుంది?
    1) 36 శాతం 2) 37 శాతం
    3) 39 శాతం 4) 41 శాతం

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 4 | 3) 4 | 4) 1 | 5) 2 |
| 6) 1 | 7) 3 | 8) 4 | 9) 2 | 10) 4 |
| 11) 1 | 12) 3 | 13) 1 | 14) 2 | 15) 3 |
| 16) 1 | 17) 3 | 18) 1 | 19) 4 | 20) 3 |
| 21) 2 | 22) 1 | 23) 3 | 24) 4 | 25) 2 |
| 26) 3 | 27) 1 | | | |


RRB Online Tests
సాక్షి
SAKSHI EDUCATION
RRB GROUP-D & NTPC
10+10 Tests With Explanations
• Subscribe one time & Practice any number of times
• Graphical Performance Reports
www.sakshieducation.com